





శుక్రవారం 20-1-2026 | పేజీలు: 16


# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న రేవంత్ సర్కార్..

- కాంగ్రెస్ తొత్తులుగా మారిన పోలీసులు
- మూల్యం చెల్లించక తప్పదు : మాజీ మంత్రి హరీష్ రావు
- క్యాతన్ పల్లిలో దొడ్డిదారిన అధికారం లాక్కునేందుకు కుట్ర
- మంత్రి వివేక్, పోలీసుల ముందే మా దళిత, గిరిజన మహిళా కౌన్సిలర్లపై కాంగ్రెస్ గుండా ల దౌర్జన్యం ఆక్షేపణీయం
- రాజ్యాంగం చేతిలో పట్టుకొని తిరిగే రాహుల్ గాంధీ.. మహాత్మా గాంధీ రాట్నం తిప్పే మీనాక్షి
- తెలంగాణలో రేవంత్ రెడ్డి ప ట్ట పగలే ప్రజా తీర్పును కాల రాస్తుంటే ఎందుకు మాట్లాడ రు?
- కాంగ్రెస్ తొత్తులుగా వ్యవహరి స్తున్న పోలీసులకు కౌంట్ డౌన్ స్టార్ట్
- రేపు మళ్ళీ బీఆర్ఎస్ రాగానే తీవ్ర మూల్యం చెల్లించుకోక తప్పదు
- ఉద్యమకారుడు బాల్క సుమ న్‌పై ప్రభుత్వ కక్ష సాధింపు
- అక్రమంగా అరెస్ట్ చేసి 200 కి. మీ దూరంలోని ఆదిలాబాద్ జైలుకు తరలించడం దుర్మా ర్గం
- కాంగ్రెస్,బీజేపీ నాయకులు పోలీసులను బూతులు తిట్టి నా అరెస్టులు ఉండవు
- కానీ ప్రశ్నించిన బీ ఆర్ఎస్ నా య కుల పైనే అక్రమ కేసులా?
- సెంట్రల్ జైల్లో రిమాండ్‌లో ఉన్న మాజీ ఎంపీ బాల్క సుమన్‌ను పరామర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు




9 లో




## అదిలాబాద్ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- ఆదిలాబాద్ ప్రాజెక్టుల పై సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష
- గడువులోగా ఎయిర్‌పోర్ట్, ఇండస్ట్రియల్ పార్క్ పనులు పూ ర్తి చేయాలి
- రవాణా రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్


11 లో


## జైనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చెక్‌పోస్ట్ వద్ద 23 పశువుల స్వాధీనం

- అక్రమ, క్రూర రవాణా పై ముగ్గురు అరెస్ట్ -- కేసు నమోదు
- జైనూర్ పోలీస్ స్టేషన్ కఠిన దాడి -- 23 పశువులతో అక్రమ రవాణాదారుల గుట్టు రట్టు
- జామ్‌గావ్ చెక్‌పోస్ట్ వద్ద అమానుష తరలింపు బండారం బట్టబయలు
- తాడులతో బిగించి హింసాత్మక రవాణా -- ముగ్గురు అరెస్ట్, కేసు నమోదు
- చట్టాలను ఛేదించిన రవాణాదారులకు జైలుశిక్ష తప్పదా?
- గడ్డి--నీరు లేకుండా పశువుల పీడన -- పోలీసుల కఠిన చర్యలు
- అతివేగ ఈచర్ ఆపి జంతు హింసను అడ్డుకున్న పోలీసులు
- జంతు హక్కులను తుంగలో తొక్కిన వారిపై కఠిన హెచ్చరిక
- చెక్‌పోస్ట్ తనిఖీల్లో భారీ అక్రమ రవాణా బహిర్గతం
- జంతు క్రూరత్వంపై రాజీపడబోమని పోలీసుల స్పష్టం


2 లో

# జైనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చెక్‌పోస్ట్ వద్ద 23 పశువుల స్వాధీనం

**కొమురం భీం జిల్లా ప్రజా జ్యోతి ఫిబ్రవరి 19:** జైనూర్, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జైనూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది గురువారం జామ్‌గావ్ గ్రామ శివారులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం సుమారు 12:30 గంటలకు జైనూర్ వైపు నుంచి అతివేగంగా, నిర్లక్ష్యంగా వస్తున్న ఒక ఈచర్ వాహనాన్ని అనుమానంతో ఆపి తనిఖీ చేశారు. తనిఖీలో వాహనంలో మొత్తం 23 పశువులను తాడులతో బిగించి, తగినంత స్థలం లేకుండా, గడ్డి--నీరు అందించకుండా క్రూరంగా తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వాహనంలో ఉన్న ముగ్గురు వ్యక్తులను విచారించగా, వారు జైనూర్ పశువుల మార్కెట్ నుండి పశువులను కొనుగోలు చేసి సరైన సదుపాయాలు లేకుండా తరలిస్తున్నట్లు వెల్లడించారు. దీంతో వాహనం నం. TS16UD1690తో పాటు 23 పశువులను పోలీసులు స్వాధీనం చేసుకుని, ముగ్గురు ఆరోపితులను స్టేషన్‌కు తరలించారు. వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. జంతువులను అక్రమంగా, క్రూరంగా రవాణా చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.




# ఎంపీ యుపిఎస్ పాఠశాలపై ఉపసర్పంచ్ లోబడే లహుకుమార్ అకస్మిక సందర్శన

**వాంకిడి,పీబ్రవరి 19( ప్రజా జ్యోతి ) :** వాంకిడి మండలంలోని ఖమన గ్రామంలోని ఎంపియుపిఎస్ (మండల పరిషత్ ఉప ప్రాథమిక పాఠశాల)ను గ్రామ ఉపసర్పంచ్ లోబడే లహుకుమార్ అకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు శాతం, మధ్యాహ్న భోజన పథకం అమలు విధానం, పరిశుభ్రత పరిస్థితులను సవివరంగా పరిశీలించారు. మొదటగా తరగతి గదులను సందర్శించిన ఉపసర్పంచ్, విద్యార్థులతో మాట్లాడి వారి చదువు స్థాయి, బోధన విధానం, పాఠ్యపుస్తకాల లభ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు సమయానికి హాజరవుతున్నారా? విద్యార్థులు క్రమశిక్షణతో తరగతులకు హాజరవుతున్నారా? అనే అంశాలపై ఆరా తీశారు. హాజరు శాతం మెరుగుపరచడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు విధానాన్ని ప్రత్యేకంగా పరిశీలించిన ఉపసర్పంచ్, ప్రభుత్వ నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు ప్రతిరోజూ పోషకాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని స్పష్టంగా ఆదేశించారు. భోజనంలో నాణ్యత, పరిమాణం, పరిశుభ్రత విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించారు. పిల్లల ఆరోగ్యం, శారీరక-మానసిక అభివృద్ధి కోసం సరైన పోషకాహారం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. వంటగదిని సందర్శించి ఆహార పదార్థాల నిల్వ విధానం, వంట ప్రక్రియ, తాగునీటి సదుపాయం, పాత్రల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. వంట సిబ్బందితో మాట్లాడి శుభ్రత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, గడువు ముగిసిన లేదా నాసిరకమైన పదార్థాలను ఉపయోగించరాదని సూచించారు. అలాగే పాఠశాల ప్రాంగణంలో శుభ్రత, మరుగుదొడ్ల పరిస్థితి, తాగునీటి సౌకర్యం, భద్రతా చర్యలను కూడా సమీక్షించారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పాఠశాల నిర్వహణలో ప్రతి అంశాన్ని బాధ్యతగా చేపట్టాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు





కూడా పాఠశాల అభివృద్ధికి సహకరించాలని ఉపసర్పంచ్ లోబడే లహుకుమార్ పిలుపునిచ్చారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం అందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్శనతో పాఠశాల సిబ్బంది మరింత అప్రమత్తంగా పనిచేసి విద్యార్థులకు మెరుగైన విద్యా, పోషకాహార సదుపాయాలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.



# వాంకిడి తహసీల్దార్‌కు రైతుల వినతి

**ఆసిఫాబాద్ టౌన్ పిబ్రవరి 19 ప్రజా జ్యోతి:** వాంకిడి మండలంలో (సీసీఐ) పత్తి కొనుగోలు గడువును మార్చి 20వ తేదీ వరకు పొడిగించాలని కోరుతూ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ వాంకిడి మండల అధ్యక్షుడు నారాయణ నేతృత్వంలో రైతులు తహసీల్దార్ కవితకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ, ప్రస్తుత నెల 20వ తేదీతో సీసీఐ కేంద్రాల్లో పత్తి కొనుగోలు గడువు ముగియనున్న నేపథ్యంలో రైతులకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా వాంకిడి మండలంలో సుమారు 90 శాతం మంది రైతులు పత్తి పంటపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. కాబట్టి రైతుల ప్రయోజనార్థం పత్తి కొనుగోలు గడువును మార్చి 20వ తేదీ వరకు పొడిగించాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులు మరియు నాయకులు కూడా ఇదే డిమాండ్‌ను వ్యక్తం చేస్తూ గడువు పొడిగింపుపై తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా ఛత్రపతి 396వ జయంతి వేడుకలు.....

**చింతల మానేపల్లి :ఫిబ్రవరి 19.(ప్రజాజ్యోతి ).:** బీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతల మానేపల్లి మండలపరిధిలోని కర్జెల్లి లో నూతనసర్పంచ్ ఛత్రపతి శివాజీ మహారాజ్ 396జయంతి సందర్బంగా జెండా ఆవిష్కరించారు. అనంతరం వారుమాట్లాడుతూ స్వరాజ్య స్థాపనకు శ్రీకారం చుట్టి, పరాక్రమం, పరిపాలనలో అపూర్వ గాధ రాసిన మహానుభావుడు,రియల్ లైఫ్ హీరో ఛత్రపతి శివాజీ మహారాజ్ 396 వ జయంతి సందర్భంగా కర్జెల్లి లో స్థానిక సర్పంచ్ చౌదరి నారాయణ ఘన నివాళులు అర్పించారు.ముంజంపల్లి గ్రామంలో శివాజీ మహరాజ్ జయంతి కార్యక్రమములో పాల్గొన్నారు.శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, వ్యూహపటిమ, ప్రజాహితం పట్ల అంకితభావం యుగయుగాలకు ఆదర్శం. దేశభక్తి, స్వాభిమానం, ధర్మరక్షణ ఆయన జీవన సారం. యువత ఆయన బాటలో నడిచి సమాజ సేవలో ముందుండాలి. శివాజీ జయంతి మనలో వీరత్వం, నైతిక విలువలు, దేశసేవ స్ఫూర్తిని వెలిగించే గొప్ప రోజు గా వక్తలు అభివర్ణించారు.ఈ కార్యక్రమం లో గ్రామస్తులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర కీలకం

**జిల్లా కలెక్టర్ కె.హరిత**

**ఫిబ్రవరి 19, సిర్పూర్ (టి) నియోజకవర్గం. ప్రజా జ్యోతి:** గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల మైనారిటీ సంక్షేమ పాఠశాలలో ఆసిఫాబాద్, కెరమెరి, తిర్యాణి మండలాల నూతన సర్పంచ్ లకు పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ లదే కీలక భూమిక ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టే పలు సంక్షేమ పథకాల అమలులో అర్హులకు అందేలా గ్రామ ప్రథమ పౌరుడిగా కృషి చేయాలని తెలిపారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు, ఇంటి పన్నుల బస్సులు అంశాలను పర్యవేక్షించాలని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి పనులు వేగంగా జరిగేలా చర్యలు చేసుకోవాలని, పలు అభివృద్ధి పనులు త్వరగా పూర్తి అయ్యేలా సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. వేసవిలో త్రాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా కార్యచరణ రూపొందించుకోవాలని, గ్రామాలలో జరిగే సంక్షేమ పథకాలు, పంచాయతీరాజ్ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించి అతనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల



పురోగతిపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వేసవికాలంలో పనులు పూర్తి చేసి వచ్చే విద్య సంవత్సరానికి వినియోగంలోకి వచ్చే విధంగా పనులు వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, డివిజనల్ పంచాయతీ అధికారులు ఉమర్ హుస్సేన్, హరి ప్రసాద్, రిసోర్స్ పర్సన్లు, సర్పంచ్ లు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరే సంఘం సిర్పూర్ (టి) మండల అధ్యక్షులు చాన్కా పూరే శంకర్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ 396వ జయంతి వేడుకల

**ఫిబ్రవరి 19, సిర్పూర్(టి) నియోజకవర్గం. ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతిని పురస్కరించుకొని ఆరే సంఘం సిర్పూర్(టి) మండల అధ్యక్షులు చాన్కపూరే శంకర్ అధ్యక్షతన ఆయా గ్రామాల సంఘం సభ్యులతో బస్టాండ్ వద్ద చత్రపతి శివాజీ మహారాజ్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా 396వ జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని అధికారిక ప్రకటించాలని డిమాండ్ చేశారు. పక్క రాష్ట్రమైనా మహారాష్ట్రలో అక్కడి ప్రభుత్వం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని అధికారికంగా ప్రకటిస్తూ సెలవు దినంగా



ప్రకటించింది. ఇక్కడి ప్రభుత్వం ఏంటి అధికారిగా ప్రకటించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బొట్టు పల్లి మోహన్. కీర్మారె.శ్యామ్ రావు ఎలుమూల కిషోర్. ఉప సర్పంచ్ దుర్గం ప్రశాంత్. సీనియర్ నాయకుడు నాన్నయ్య. అశోకార్యా. నంద జి. యువరాజ్. చౌదరి భగవాన్. ధర్మారావు. యోగ దాస్. బోయ రమేష్. భారత్. జడే కిషన్. గురు. దాలాత్. పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ 396వ జయంతి వేడుకలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు

**ఫిబ్రవరి 19, సిర్పూర్ (టి) నియోజకవర్గం. ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని పరిగావ్ గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతిని పురస్కరించుకొని అట్టి సందర్భంలో గ్రామస్తులతో కలిసి చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన సర్పంచ్ రాజక్క(లావణ్య)ముందుగా చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని అధికారిక ప్రకటించాలని డిమాండ్ చేశారు. పక్క రాష్ట్రమైనా మహారాష్ట్రలో అక్కడి ప్రభుత్వం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని అధికారికంగా ప్రకటిస్తూ సెలవు దినంగా



ప్రకటించింది. ఇక్కడి ప్రభుత్వం కూడా అధికారిగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



## కెరమెరి లో ఛత్రపతి 396వ జయంతి వేడుకలు

**కెరమెరి ఫిబ్రవరి 19,ప్రజా జ్యోతి :** శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా గురువారము కెరమెరి మండల్ కేంద్రంలోని కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బీజేపీ మండల్ అధ్యక్షులు తుకరం ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్ర పాఠనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం తుకారం మాట్లాడుతు ఛత్రపతి శివాజీ మహారాజ్ (1630-1680) పశ్చిమ భారతదేశంలో మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన వీరుడు. ఫిబ్రవరి 19, 1630న శివనేరి కోటలో జన్మించిన ఆయన, గెరిల్లా యుద్ధతంత్రంతో మొఘలులను ఎదిరించి, హిందూ స్వరాజ్యాన్ని స్థాపించారు. నిగర్వి, న్యాయ పాలన, బలమైన నావికాదళ ఏర్పాటు మరియు మతపరమైన సహనం ఆయన ప్రత్యేకతలు అలగే అతి చిన్న వయస్సులోనే తోర్నా కోటను గెలుచుకుని, మొఘల్, బీజాపూర్ సుల్తానుల సామ్రాజ్యాలను ఎదిరించి, మరాఠా సామ్రాజ్యానికి పునాదులు వేశారు.శివాజీ మంచి పరిపాలకుడు. ప్రజల శ్రేయస్సును కాంక్షిస్తూ, అన్ని మతాలను గౌరవిస్తూ, మహిళలకు అత్యున్నత గౌరవం ఇస్తూ తన పరిపాలన కొనసాగించారు,శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, ఆయన పరిపాలనా దక్షత నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు కోవ విజేయ్ కుమార్ గిత్తే తిరుపతి రాజు సెండే దత్తు సుభాష్ తదితరులు పాల్గొన్నారు

## కాగజ్‌నగర్‌లో ఏసీబీ ఆకస్మిక సోదాలు

**కాగజ్‌నగర్ రూరల్: ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి):** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని పెట్రోల్ పంప్ ప్రాంతంలో ఉన్న అసిస్టెంట్ లేబర్ కార్యాలయంలో గురువారం సాయంత్రం ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. మంచిర్యాల ఏసీబీ డీఎస్పీ మధు ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీలు సాయంత్రం ప్రారంభమై రాత్రి 9 గంటల వరకు కొనసాగాయి. సహాయ కార్మిక శాఖ అధికారిపై వచ్చిన అవినీతి ఆరోపణలు, ఫిర్యాదుల నేపథ్యంలో ఏసీబీ బృందం రంగంలోకి దిగింది. కార్యాలయంలోని ఫైల్స్, రికార్డులు, కంప్యూటర్లలోని డేటాను క్షుణ్ణంగా పరిశీలించి వివరాలు సేకరించారు. అయితే తనిఖీల్లో ఎటువంటి ఆధారాలు లభించకపోవడంతో దాడులు ముగించామని డీఎస్పీ మధు తెలిపారు.



## బీసీ రిజర్వేషన్ల సాధన ఉద్యమంలో పాల్గొనాలి.కన్వీనర్ జంగం సంతోష్

**జన్నారం,ఫిబ్రవరి19(ప్రజాజ్యోతి):** బీసీలకు గడిచిన ఎన్నికల్లో ఏ పార్టీ కూడ 42 శాతం టికెట్లు ఇవ్వకున్న, బీసీ కులాల వారిలో వచ్చిన మార్పుతో 62% సీట్లలో బీసీలు గెలవడం జరిగిందని బిసి కులాల ఉద్యమ పోరాట సంఘం ఖానాపూర్ నియోజకవర్గ కన్వీనర్ జంగం సంతోష్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ కులాల వారిలో వచ్చిన మార్పు వల్లనే 62% సీట్లలో బీసీలు గెలవడం జరిగిందని కావున బీసీ కులాల ప్రజలు మరింత ముందుకు వచ్చి బీసీ రిజర్వేషన్ల సాధన ఉద్యమంలో చురుగ్గా పాల్గొనాలని కోరారు. 2029లో జరిగే శాసనసభ, పార్లమెంటు ఎన్నికల్లో బిసి ల ప్రతాపమేంటో చూపించాలని,అప్పటివరకు బీసీ రిజర్వేషన్ల సాధన ఉద్యమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు.అలాగే రాబోయే ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.

# మనస్థాపానికి గురై ఆత్మహత్య



ఫిబ్రవరి 19, సిర్పూర్ (టి) నియోజకవర్గం.ప్రజా జ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్ నగర్ మండలం పట్టణ ఏపీఎస్ మార్కెట్ ప్రాంతా నికి చెందిన మునుకుంట్ల రాజ్ కుమార్ తండ్రి కొమురయ్య 73 సంవత్సరాలు మూడు సంవత్సరాల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మనస్థాపంతో జీవితంపై విరక్తి చెంది ఇంటి పై కప్పుకు నైలాన్ తాడుతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నా దనిభార్య మునుకుంట్ల రాజేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు. మృతి చెందిన మునుకుంట్ల రాజ్ కుమార్ భార్య మునుకుంట్ల రాజేశ్వరి తెలిపిన వివరాల ప్రకారం మృతి చెందిన తన భర్త మునుకుంట్ల రాజ్ కుమార్ గత మూడు సంవత్సరాల నుండి పైల్స్ తో అదేవిధంగాజీర్ణ సంబం ధిత వ్యాధులతో బాధ పడుతు న్నారని అన్నారు. ఆస్పత్రులో చూపించి నప్పటికీ ఆరోగ్యం మెరుగుపడడం లేదని దీనివల్ల మనస్థాపానికి గురై జీవితం పై విరక్తి చెంది నిన్న రాత్రి తన ఇంటి పైకప్పుకు నైలాన్ తాడుతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నా దనిభార్య మునుకుంట్ల రాజేశ్వరి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. వారి ఫిర్యాదు మేరకు కాగజ్నగర్ టౌన్ ఎస్ఐ లక్ష్మణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కాగజ్నగర్ మున్సిపల్ చైర్మెన్ గా బాధ్యతలు చేపట్టిన షాహిన సుల్తానా



ఫిబ్రవరి 19, సిర్పూర్(టి) నియోజకవర్గం.ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్ నగర్ మున్సిపల్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన షాహిన్ సుల్తానా ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ పాల్గొని కాగజ్నగర్ మున్సిపాలిటీ నూతన చైర్మెన్ షాహిన్ సుల్తానా కు అదేవిధంగా నూతన పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ... రాజకీయాలు ఎన్నికలతో ముగిసాయి అని పట్టణ అభివృద్ధే లక్ష్యంగా నూతన పాలక వర్గం కృషి చెయ్యాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉంటుందని అన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్‌ను కలిసిన మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే



మంచిర్యాల, 19, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ): మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ను గురువారం ఆదిలాబాద్ జైలులో పలువురు బిఆర్ఎస్ ముఖ్య నాయకులు కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుతో పాటు మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు కూడా బాల్క సుమన్‌ను కలిసి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జోగు రామన్న, ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, ఎమ్మెల్సీ శాంబీపూర్ రాజు, ఎమ్మెల్యేలు కోవలక్ష్మి, అనిల్ జాదవ్, అలాగే బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు. బిఆర్ఎస్ నాయకుల ఈ భేటీ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపిందని నాయకులు అ న్నారు.

# రూ.కోటి 30 లక్షల వ్యవసాయ పనిముట్లను రైతులకు పంపిణీ చేసిన సిర్పూర్(టి) ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ రావు

ఫిబ్రవరి 19, సిర్పూర్ (టి) నియోజకవర్గం.ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్ నగర్ మండలం పట్టణంలోని బీట్ మార్కెట్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా (సబ్మిషన్ ఫర్ అగ్రికల్చర్ మెకనైజేషన్) పథకం కింద రూ. కోటి 30 లక్షల విలువ గల వ్యవసాయ పనిముట్లను రైతులకు పంపిణీ చేసిన సిర్పూర్ (టి) ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ రావు ఈ సందర్భంగా సిర్పూర్ (టి) శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ.. వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని రైతులు విరివిగా ఉపయోగించుకొని పంట దిగుబడి పెంచుకోవాలని రైతులను కోరారు. అలాగే ప్రకృతి వ్యవసాయాన్ని చేపట్టి అధిక ఆదాయం పొందాలని తెలిపారు.ఎటువంటి వడ్ల కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టామని తద్వారా రైతులకు మేలు చేకూర్చామని తెలిపారు.దఅనంతరం ప్యాడి



బైలరు, పవర్ రొటో వెయిటర్ , పవర్ ప్లవు, బ్యాటరీ ఆపరేటెడ్ స్ప్రేయర్ తదితర వ్యవసాయ పనిముట్లను రైతులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సిద్దల దేవయ్య, డిస్టిక్ అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకటి, ఏడిఏ మనోహర్, ఏవో రామకృష్ణ, ఏఈవోలు, రైతులు , పత్రికా విలేకరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల పాఠశాలలో టిఆర్ఎస్ పార్టీ బైక్ ర్యాలీ

మంచిర్యాల, 19, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి మంచిర్యాల పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని గురువారం నిర్వహించారు. మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ఆదేశానుసారం, మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాల్క సుమన్ అక్రమ అరెస్టును నిరసిస్తూ, జిల్లా బంద్‌లో భాగంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలో పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీ మంచిర్యాల పట్టణంలోని ప్రధాన రహదారుల ద్వారా కొన సాగింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను ఖండిస్తూ, ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలని నినాదాలు చేశారు. బాల్క సుమన్ అరెస్టు ప్రజాస్వామ్య విరుద్ధమని, తక్షణమే ఆయనను విడుదల చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అంకం నరేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పల్లె భూమేష్, మాజీ కౌన్సిలర్ తోట తిరుపతి, మహిళా నాయకురాలు అత్తి సరోజ, టిబిజికెఎస్ నాయకులు పెట్టం లక్ష్మణ్, గొర్ల సంతోష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎర్రం



తిరుపతి, పెరుమాళ్ల జనార్ధన్, పడాల రవీందర్, పెంట ప్రదీప్, పెంట నవీన్, దొమ్మటి అర్జున్, బల్లికొండ రమేష్, జావిద్, మొగిలి తిరుపతి, పల్లపు రాజు, జక్కం జగన్, కుందరపు రమేష్, పుప్పాల స్వర్ణకార్, రమేష్ యాదవ్, అలాగే బిఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు బడికె శ్రావణ్, నార్ల వంశీ తదితరులు పాల్గొన్నారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ నాయకులు, టిబిజికెఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ర్యాలీని విజయవంతం చేశారు. ఈ నిరసన కార్యక్రమంతో మంచిర్యాల పట్టణం రాజకీయంగా ఉద్రిక్త వాతావరణాన్ని సంతరించుకుంది.

# ఎంపీటీసీ--జడ్పీటీసీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

మంచిర్యాల, 19, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ): రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలని మంచిర్యాల జిల్లా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు గురువారం రాష్ట్ర ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ సభలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేసిన తరువాతే ఎన్నికలు నిర్వహిస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం విస్మరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.గత సర్పంచ్ ఎన్నికల సమయంలో చేసిన ప్రకటనలు మాటలకే పరిమితమయ్యాయని, తాజాగా జరిగిన కార్పొరేషన్--మున్సిపల్ ఎన్నికల్లో కూడా అదే పరిస్థితి కొనసాగిందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రాబోయే ఎంపీటీసీ--జడ్పీటీసీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలని, అలాగే రిజర్వేషన్లను ఏ, బి, సి, డి గ్రూపులుగా వర్గీకరించి ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీని బీసీ సమాజం ముందు దోషిగా నిలబెడతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, నాయకులు మాదిరిపోయిన నరసయ్య, వేముల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## పీవీవై ఎస్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

మంచిర్యాల, 19, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ): ఝమంచిర్యాల జిల్లా కేంద్రంలో శివాజీ మహారాజ్ విగ్రహాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని నీరటి రామ్ ప్రసాద్ పటేల్, రాష్ట్ర అధ్యక్షుడు (పీవీవై ఎస్)డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో పటేల్ విద్యార్థి యువజన సంఘం (పీవీవైఎస్) ఆధ్వర్యంలో భారత చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించబడిన మహానీయుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, యువతతో కలిసి శివాజీ మహారాజ్‌కు నివాళు లు అర్పించారు.దఅనంతరం పీవీవై ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్ మాట్లాడుతూ, "శివాజీ మహారాజ్ కేవలం ఒక రాజు మాత్రమే కాదు, ఆయన ఒక విప్లవం, ఒక సంకల్పం అని,కోట్లాది యువతకు స్ఫూర్తి" అని అన్నారు. చిన్న వయస్సులోనే "స్వరాజ్యం నా జన్మహక్కు" అని ప్రకటించి, అన్యాయానికి ఎదురు నిలిచి, ధర్మాన్ని ఆయుధంగా చేసుకుని స్వరాజ్య స్థాపన చేసిన మహావీరుడు శివాజీ మహారాజ్ అని కొనియాడారు. భవానీ మాత ఆశీస్సులతో శివాజీ మహారాజ్ ప్రతి కోటను ఒక పాఠశాలగా, ప్రతి యుద్ధాన్ని ఒక ధర్మపరీక్షగా మలిచారని తెలిపారు. ఆయన పరిపాలనలో స్త్రీలకు గౌరవం, ప్రజలకు న్యాయం, రాజ్యానికి భద్రతే ప్రథమ ప్రాధాన్యాలుగా ఉండేవన్నారు. శివాజీ మహారాజ్ మనకు నేర్పిన గొప్ప సందేశం---ధైర్యం ఉంటే అసాధ్యం లేదు, ధర్మం ఉంటే ఓటమి లేదు, ఐక్యత ఉంటే ఎవ్వరూ మనల్ని ఓడించలేరని



ఆయన అన్నారు. జయంతి వేడుకలు జరుపుకోవడం మాత్రమే కాకుండా, శివాజీ మహారాజ్ ఆశయాలను మన జీవితాల్లో అమలు చేయాలని విద్యార్థులు, యువతకు పిలుపునిచ్చారు. దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావమే నిజమైన శివాజీకి నివాళి అని స్పష్టం చేశారు. అదే విధంగా, మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత రాకేష్, విశాల్, నగేష్, తిరుపతి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల ఇబ్బందులను వెంటనే తొలగించాలి

మంచిర్యాల, 19, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ): ఆర్కే--5 గనిలో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని ఐఎన్‌టీయూసీ కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు డిమాండ్ చేశారు. ఐఎన్‌టీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ఆర్కే--5 గనిపై గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జెట్టి శంకర్ రావు కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ పలు కీలక అంశాలపై స్పందించారు. గనిపై క్యాంటీన్‌లో కార్మికులకు చల్లని త్రాగునీటి కోసం ఏర్పాటు చేసిన ఫ్రిడ్జ్ ట్యాంక్ అపరిశుభ్రంగా ఉండటంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లీవ్‌లను తక్షణమే మంజూరు చేయాలని అధికారులను కోరారు.కార్మికుల అలవెన్సులపై విధిస్తున్న ఇన్‌కమ్ ట్యాక్స్ నిలిపివేత, మారుపేర్లు, విజిలెన్స్ కోర్టు సమస్యల పరిష్కారం, కార్మికుల సొంత ఇల్లు పథకం అమలు చేసి గృహ నిర్మాణానికి రూ.25 లక్షల వడ్డీ లేని రుణం అందించేలా కమిటీ ఏర్పాటు చేసి త్వరితగతిన అమలు ఈ డిమాండ్లతో పాటు



ఇతర సమస్యలపై బి. జనక్ ప్రసాద్, సెక్రటరీ జనరల్, ఐఎన్‌టీయూసీ మరియు తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ నేతృత్వంలో ప్రభుత్వం ప్రకటించిన హామీలను ఆదేశాల రూపంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ యాజమాన్యానికి ఉత్తర్వులు జారీ చేయించేందుకు యూనియన్ కృషి చేస్తోందని తెలిపారు. ఐఎన్‌టీయూసీ శ్రేణులు, కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నేటి ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు గరిగ స్వామి, పిన్నింటి మల్లారెడ్డి, శ్రీనివాసరావు, ఆర్. మహేందర్ రెడ్డి, మోతి రవి, పెద్దిరాజు తదితరులు పల్గొన్నారు .

## అఖిలభారత వయోవృద్ధుల సంక్షేమ సంఘ సమావేశానికి మంచిర్యాల ప్రతినిధుల పయనం

మంచిర్యాల, 19, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ): అఖిలభారత వయోవృద్ధుల సంక్షేమ సంఘ సమావేశానికి మంచిర్యాల ప్రతినిధులు గురువారం బయలుదేరారు. ఈ నెల 22 నుంచి 23 వరకు ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్ పట్టణంలో నిర్వహించనున్న అఖిలభారత వయోవృద్ధుల సంక్షేమ సంఘ సమావేశంకు హాజరుకావడానికి మంచిర్యాల నుంచి సీనియర్ సిటిజన్ ప్రతినిధులు పయనమయ్యారు. ఈ సమావేశానికి మంచిర్యాల సీనియర్ సిటిజన్ ల తరపున సైండ్ల మొండయ్య (అధ్యక్షులు), కె.ఎం.ఎస్. రెడ్డి (ప్రధాన కార్యదర్శి), రిక్కుల రాజా రెడ్డి (ఉపాధ్యక్షులు), గోపి సత్యనారాయణ (జన్నారం మండల అధ్యక్షులు), కోయల్కర్ నారాయణ (మాజీ కోశాధికారి), శ్రీనివాస రెడ్డిలు హాజరుకానున్నారు. అఖిలభారత స్థాయిలో నిర్వహించనున్న ఈ సమావేశంలో వయోవృద్ధుల



సంక్షేమం, హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ పథకాల అమలు, సామాజిక భద్రత వంటి అంశాలపై విస్తృతంగా చర్చించనున్నట్లు ప్రతినిధులు తెలిపారు. ఈ సమావేశం ద్వారా వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణ రూపుదిద్దుకుంటుందని వారు ఆశాభావంను వ్యక్తం చేశారు.

## నేటి నుంచి టాస్క్ 5వ బ్యాచ్ శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

మంచిర్యాల, 19,ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ): తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో ఈ నెల 20 నుంచి 5వ బ్యాచ్ ఉపాధి నైపుణ్యాల శిక్షణకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు టాస్క్ రీజనల్ సెంటర్ మేనేజర్ సాయికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం 30 రోజుల పాటు నిర్వహించ బడుతుందని, ఇందులో ఉపాధి నైపుణ్యాల మెరుగుదలతో పాటు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు ఆయన వెల్లడించారు. శిక్షణలో సి, సి ప్లస్ ప్లస్, హెచ్ టి ఎం ఎల్, జావా స్క్రిప్ట్‌తో సి ఎస్ ఎస్, జావా, పైతాన్, ఆప్టిట్యూడ్ రీజనింగ్ (ఎ, ఆర్), ఇంటర్వ్యూ స్కిల్స్, బూట్ స్ట్రాప్, వెబ్ డెవలప్మెంట్ అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. 18 నుండి 33 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి, ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ శిక్షణకు అర్హులని అన్నారు. ఈ నెల 23 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. పూర్తి వివరాలకు 7989733351 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

## జర్నలిస్టులకు మీడియా అక్రిడిటేషన్ కార్డుల జారీ



మంచిర్యాల ,19, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జీఓ ఎంఎస్ నం. 252 ప్రకారం రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులకు మీడియా అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలంగాణ రాష్ట్ర సమాచార అండ్ ప్రజా సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ శ్రీమతి సి.హెచ్. ప్రియాంక తెలిపారు. ఈ నెల 9 నుంచి ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, ఫ్రీలాన్స్ అలాగే అనుభవజ్ఞులైన జర్నలిస్టులు అజూతీ.వశ్రీఖఅస్త్రుఖ.న్రశీజ.అఅ అనే ప్రత్యేక పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె సూచించారు. దరఖాస్తుల స్వీకరణతో పాటు అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ రోలింగ్ ప్రాతిపదికన కొనసాగుతుందని వెల్లడించారు. దరఖాస్తు ప్రక్రియలో ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే, దరఖాస్తుదారులు కార్యాలయ వేళల్లో ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు మీడియా రిలేషన్స్ వింగ్ను 9154170881 నంబర్‌లో సంప్రదించాలని ప్రత్యేక కమిషనర్ సూచించారు. ఈ అవకాశాన్ని అర్హులైన జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

## మరుగుజ్జు అసోసియేషన్ రజితోత్సవ ఆహ్వానం స్వీకరించిన టీఆర్పీ అధినేత మల్లన్న

మంచిర్యాల, 19, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ): హైదరాబాద్‌లోని తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రధాన కార్యాలయంలో మరుగుజ్జు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బి. మల్లేష్ ఆధ్వర్యంలో టీఆర్పీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు 25వ రజితోత్సవ ఆహ్వాన పత్రికను గురువారం అందజేశారు.ఈ కార్యక్రమానికి హాజరవుతానని హామీ ఇచ్చిన మల్లన్న , సంఘానికి .20 వేల ఆర్థిక సహాయం ప్రకటించి, సభ్యుల సమస్యల పరిష్కారానికి అండగా ఉంటానని తెలిపారు. అదే సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యవర్గ ఆమోదంతో రాజు గౌడ్‌ను విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. యువత సమస్యల పరిష్కారానికి కృషి చేసి విద్యార్థి శక్తిని ఏకం చేయాలని నాయకత్వం సూచించగా, పార్టీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని రాజు గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజని కుమార్, ఉపాధ్యక్షుడు అల్లబోయిన ఓదెలు, నరసన్న గౌడ్, అశోక్ ముదిరాజ్, మదన్ మోహన్, భావన, స్టేట్ సెక్రటరీ కొమ్ముల ప్రవీణ్ రాజ్, గంగాధర్, వెంకటేష్, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బందారపు నర్సయ్య గౌడ్, నాగేష్, బొడ్డుపల్లి చంద్రశేఖర్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణిలో కార్మిక ఉద్యమానికి మరో మైలురాయి




**మంచిర్యాల, 19, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులను తప్పనిసరిగా “ఆన్ డ్యూటీ” గా పరిగణించాలనే న్యాయమైన డిమాండ్‌ను సాధించడంలో మినిస్టీరియల్ స్టాఫ్ -- సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) గట్టి విజయం సాధించిందని సంఘం నాయకులు తెలిపారు. ఈ ఉద్యమంలో భాగంగా శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్‌కు మెమోరాండం అందజేయడం జరిగిందని, అలాగే మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతిపత్రం సమర్పించి సమస్య తీవ్రతను వివరించామని తెలిపారు. దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడి అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారన్నారు. తదనంతరం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ అధ్యక్షులు కామ్రేడ్ వాసిరెడ్డి సీతారామయ్య స్వయంగా స్పందించి, శ్రీరాంపూర్ జీఎం కార్యాలయానికి వచ్చి ఉద్యోగుల సమస్యను నేరుగా విన్నారని తెలిపారు. ఉద్యోగులు సమర్పించిన వినతిపత్రాన్ని స్వీకరించి, ఎన్నికల విధులను లి“ఆన్ డ్యూటీ”లిగా పరిగణించే విధంగా తప్పనిసరిగా సర్క్యులర్ జారీ చేయిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఆ హామీ మేరకు సర్క్యులర్ జారీ కావడంతో, సింగరేణిలో ఒక కొత్త హక్కు సాధించబడిందని, ఇది సాధారణ విషయం కాదని, కార్మిక హక్కుల సాధనలో ఇది మరో చారిత్రాత్మక మైలురాయి అని నాయకులు అన్నారు. సింగరేణి కార్మికుల న్యాయమైన హక్కుల కోసం చిత్తశుద్ధితో, రాజీపడని ధోరణితో, మడమ తిప్పని పోరాటంతో ముందంజలో నిలుస్తున్నది సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ -- ఏఐటీయూసీ మాత్రమేనని ఈ విజయంతో మరోసారి రుజువైందన్నారు. కొంచెం ఆలస్యమైనా సరే హక్కుల సాధనలో మా పోరాటం ఆగదని, విజయం తప్పక సాధిస్తామని స్పష్టం చేశారు.

**ఉద్యోగులకు పిలుపు**

ఇలాంటి విజయాలు మరిన్ని పరిష్కారం కావాలంటే ఉద్యోగులు పోరాటాల్లో ముందుండాలని, ముఖ్యంగా క్లరికల్ ( మినిస్టీరియల్ స్టాఫ్ ) ఐక్యంగా నిలిస్తే ఇంకా అనేక హక్కులు సాధించుకోవచ్చని తెలిపారు. హక్కుల సాధనలో ఏఐటీయూసీ చిత్తశుద్ధి, నిబద్ధత, పోరాట స్ఫూర్తిని ప్రతి ఉద్యోగి గమనించాలని విజ్ఞప్తి చేశారు. మినిస్టీరియల్ స్టాఫ్ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులు ఈ కార్యక్రమంలో ముస్కె సమయ్య, బజిసైద, బద్రి బుచయ్య, సందీప్, జిల్లాల రవి, కుమారస్వామి, రాజు, రాజశేఖర్, ఎస్‌టీపీపీ సత్యనారాయణ, విజయలక్ష్మి, కట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా హిందూ వాహిని ఆధ్వర్యంలో భారీ శోభాయాత్ర.



**జన్నారం,ఫిబ్రవరి19(ప్రజాజ్యోతి)** చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా జన్నారం మండల హిందూ వాహిని ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండలంలోని రేండ్లగూడ రామాలయం నుండి జన్నారం ప్రధాన రహదారి వెంట ద్విచక్ర వాహనాలతో భారీ శోభాయాత్ర నిర్వహించారు. చత్రపతి శివాజీ మహారాజ్ కి జై అంటూ నినాదాలతో జన్నారం మండలం మారుమ్రోగింది. అనంతరం మండలంలోని చర్లపల్లె గ్రామం లో హిందూ వాహిని ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ శ్రీ శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని హిందూ వాహిని తెలంగాణ ప్రాంత ప్రముఖ్ ఆదర్శ్ భారతీయన్, హిందూ ఉత్సవ కమిటీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు చుంచు రాజ్ కిరణ్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా హిందూ వాహిని ఆధ్వర్యంలో మారుమూల గ్రామమైన చర్లపల్లిలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం గర్వకారణం అని అన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం ప్రాణత్యాగానికైనా సిద్ధమైన హిందూ సామ్రాట్, గెరిల్లా యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు హిందూ ధర్మ పరిరక్షణ ,సనాతన ధర్మ పరిరక్షణ కోసం హిందూ యువత ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని తెలంగాణ ప్రాంత ప్రముఖ్ ఆదర్శ్ భారతీయన్, హిందూ ఉత్సవ కమిటీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు చుంచు రాజ్ కిరణ్,హిందు వాహిని జిల్లా అధ్యక్షులు గణేష్, జిల్లా ఉపాధ్యక్షులు దండవేణి శ్రీధర్,వెర్రబెల్లి రఘునాథ్,రితీశ్ రాథోడ్, మండల అధ్యక్షులు చెరుకు ప్రణయ్,ఉపాధ్యక్షులు రంగు రాకేష్ గౌడ్, ఉత్సవ సమితి మండల అధ్యక్షులు అత్తె రఘు,దేవేందర్ మగ్గిడి తిరుపతి,ఎరుకల రమేష్ గౌడ్,శివాజీ కమిటీ మండల అధ్యక్షులు ఒడిపల్లి రాజేష్,ఏంబడి సత్యం,మండల హిందు వాహిని కార్యకర్తలు, శివాజీ మహారాజ్ అభిమానులు, ధర్మవీర్ శంబాజీ మహారాజ్ వారసులు తదితరులు పాల్గొన్నారు



# ఎస్టిపిపిలో ఘనంగా ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ క్యాలెండర్ విడుదల

**జైపూర్. ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి:** జైపూర్ మండలంలోని ఎస్టిపిపి పరిపాలనా భవనంలో ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్--2026 ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్టిపిపి ఈడీ సిహెచ్. చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరై క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి సంస్థ ఉత్పత్తి లక్ష్యాల సాధన, సాంకేతిక అభివృద్ధి, పారదర్శక పరిపాలన మరియు ఉద్యోగుల సంక్షేమం అంశాలలో సంస్థ ముందంజలో ఉందని పేర్కొన్నారు. భవిష్యత్తులో సంస్థ మరింత అభివృద్ధి దిశగా దృఢ సంకల్పంతో ముందుకు సాగుతుందని తెలిపారు. క్యాలెండర్ ప్రతులను జిఎం (ఈ అండ్ ఎం) ఎం. నరసింహారావు, జిఎం (పిసిఎస్, ఓ ఎం)ఎం. మదన్ మోహన్, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ సెంట్రల్ కమిటీ జనరల్ సెక్రటరీ అంతోటి నాగేశ్వరరావు కి అందజేశారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ, సింగరేణి సంస్థ అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమం మరియు సామాజిక సమానత్వం కోసం అసోసియేషన్ కట్టుబడి పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఎంఓఏఐ ప్రతినిధులు, డీజీఎం (పర్సనల్) డి. కిరణ్ బాబు, ఎస్టిపిపి ఎస్సి అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పులి సురేష్, లైజన్ ఆఫీసర్ జనగామ శ్రీనివాస్‌తో పలువురు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# బాల్క సుమన్ అరెస్టుకు నిరసనగా మంచిర్యాల బంద్‌్న టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో కార్మికుల నిరసన



**మంచిర్యాల, 19, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి)** మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్టును నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ పిలుపునిచ్చిన మంచిర్యాల జిల్లా బంద్‌కు బీఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) సంపూర్ణంగా మద్దతు ప్రకటించింది. గురువారం శ్రీరాంపూర్, నస్పూర్ ప్రాంతాల్లో టీబీజీకేఎస్ శ్రేణులు కార్మిక సంఘం ఆధ్వర్యంలో తిరుగుతూ బందును పాటించారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఇటీవల జరిగిన కేతనపల్లి మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్, సీపీఐ పార్టీలు కలిసి సంయుక్తంగా పోటీ చేసి 22 వార్డుల్లో 14 సీట్లు గెలుచుకున్నాయని తెలిపారు. న్యాయంగా మున్సిపల్ పీఠం బీఆర్ఎస్ పార్టీకి రావాల్సి ఉండగా, కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం రోజైన 16న పోలీసులతో అడ్డుగోడలు గా నిలిసి కౌన్సిలర్లను సమావేశానికి వెళ్లనీయలేదని ఆరోపించారు. దాంతో సమావేశాన్ని మరుసటి రోజుకు వాయిదా వేసినట్లు చెప్పారు. బాల్క సుమన్ అక్రమ అరెస్టుకు నిరసనగా పార్టీ ఇచ్చిన బంద్ పిలుపుకు సహకరించిన వర్తకులు, వాణిజ్యవర్గాలు, కోల్ యజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి తో పాటు బ్రాంచ్ ఉపాధ్యక్షులు బండి రమేష్, కేంద్ర నాయకులు రమేష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సుబ్బయ్య, కార్పొరేటర్ గుమ్మడి శ్రీనివాస్, తిరుమల్, రఫీ ఖాన్, క్రాంతి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## బాల్క సుమన్ అరెస్టుకు నిరసనగా మందమర్రి బంద్.

**మందమర్రి, ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి):** క్యాతనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికల వేళ మంత్రి కాన్వాయ్, పోలీసుల పై రాళ్ల దాడి, కారు ధ్వంసం, పలువురిని గాయపరిచిన కేసులో బీ.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను బుధవారం సాయంత్రం పోలీసులు అరెస్టు చేశారు. మంచిర్యాల కోర్టు బాల్క సుమన్, మూల రాజిరెడ్డి, అనిల్, లక్ష్మీకాంత్ లకు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించడంతో ఆదిలాబాద్ జైలుకు తరలించారు. ఈ అరెస్టును నిరసిస్తూ గురువారం బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఇచ్చిన జిల్లా బంద్ పిలుపుకు మందమర్రిలో భారీ స్పందన లభించింది. పట్టణంలోని వ్యాపార సముదాయాలు, పాఠశాలలు స్వచ్ఛందంగా మూతపడటంతో జనజీవనం స్తంభించింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పట్టణ వ్యాప్తంగా భారీ బందోబస్తు నిర్వహించి, నిరంతరం పెట్రోలింగ్ చేపట్టారు.

## హిందూ వాహిని ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**జన్నారం,ఫిబ్రవరి19(ప్రజాజ్యోతి) :** జన్నారం మండల హిందూ వాహిని ఆధ్వర్యంలో గురువారం రోజున చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జన్నారం మండలంలోని రేండ్లగూడ రామాలయం నుండి జన్నారం వరకు ప్రధాన రహదారి వెంట ద్విచక్ర వాహనాలతో, కాషాయ జెండాలతో భారీ శోభయాత్ర నిర్వహించారు. మండలంలోని చర్లపల్లె గ్రామంలో హిందూ వాహిని ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని హిందూ వాహిని తెలంగాణ ప్రాంత ప్రముఖ్ ఆదర్శ్ భారతీయన్, హిందూ ఉత్సవ కమిటీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు చుంచు రాజకిరణ్ లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల గ్రామమైన చర్లపల్లి గ్రామంలో హిందూ వాహిని ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమని అన్నారు. మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి దేశంలో మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పిన మరాఠ వీరుడు, హిందూ ధర్మానికి ఇబ్బంది తెచ్చిన ధీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా హిందూ యువతి యువకులు ముందుకు వచ్చి హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో హిందూ వాహిని తెలంగాణ ప్రాంత ప్రముఖ్ ఆదర్శ్ భారతీయన్, హిందూ ఉత్సవ కమిటీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు చుంచు రాజ్ కిరణ్,హిందు వాహిని జిల్లా అధ్యక్షులు గణేష్, జిల్లా ఉపాధ్యక్షులు దండవేణి శ్రీధర్,వెర్రబెల్లి రఘునాథ్,రితీశ్ రాథోడ్, మండల అధ్యక్షులు చెరుకు ప్రణయ్,ఉపాధ్యక్షులు రంగు రాకేష్ గౌడ్, ఉత్సవ సమితి మండల అధ్యక్షులు అత్తె రఘు,దేవేందర్ మగ్గిడి తిరుపతి,ఎరుకల రమేష్ గౌడ్,శివాజీ కమిటీ మండల అధ్యక్షులు ఒడిపల్లి రాజేష్,ఎంబడి సత్యం,మండల హిందు వాహిని కార్యకర్తలు, శివాజీ మహారాజ్ అభిమానులు, ధర్మవీర్ శంబాజీ మహారాజ్ వారసులు తదితరులు పాల్గొన్నారు.

## తాండూర్ లో శోభాయాత్ర నిర్వహిస్తున్న చత్రపతి శివాజీ ఉత్సవ కమిటీ సభ్యులు...

**తాండూర్ ఫిబ్రవరి 19 ప్రజాజ్యోతి:** తాండూర్ మండల చత్రపతి శివాజీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో, మండలంలోని పలు గ్రామాలలో యువత ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. తాండూర్, ఐబిలో చత్రపతి శివాజీ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామాల్లో యువకులు ముందుగా ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. భారతదేశం యొక్క ఘనత ప్రపంచంలో చాటిన మహాపురుషుడు పుట్టిన పురిటిగడ్డ మనదేశం అన్నారు. దేశభక్తితో దేశంకోసం పోరాడిన మహోన్నత వ్యక్తుల బాటలో యువత నడవాలన్నారు.



అనంతరం తాండూర్ బస్టాండ్ నుంచి కిష్టంపేట మీదుగా ఐబీ వరకు శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, యువకులు, తదితరులున్నారు.

## ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న అజ్మీరా శ్యామ్ నాయక్

**ఆసిఫాబాద్,టౌన్ ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ ఉస్మానియా మజీద్ వాడ కాలనీలో గురువారం సాయంత్రం ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు స్థానిక కౌన్సిలర్ అబ్దుల్లా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్యామ్ నాయక్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం క్రమశిక్షణ, దాతృత్వం, భక్తికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి పండుగలు జరుపుకోవడం భారతీయ సంస్కృతికి ప్రత్యేకత అని అన్నారు. గంగా--జమునా తెహజీబ్‌కు ఇఫ్తార్ విందులు ప్రతీకలని కొనియాడారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముస్లిం మత పెద్దలతో



కలిసి ఉపవాస దీక్ష విరమించి, దేశ శాంతి సౌభాగ్యాల కోసం ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# చెన్నూర్‌లో బిఆర్ఎస్ బంద్‌కు మద్దతు

**మంచిర్యాల/ చెన్నూర్ , 19, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి):** బిఆర్ఎస్ పార్టీ గురువారం ఇచ్చిన బంద్ పిలుపు చెన్నూర్ పట్టణంలో ఎక్కడా అమలుకాలేదని, పట్టణంలోని అన్ని దుకాణాలు, వ్యాపార సంస్థలు యథావిధిగా తెరిచే ఉన్నాయని చెన్నూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్న సూర్య నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. చెన్నూర్ ప్రజలు ఎలాంటి బంద్ పిలుపులకు మద్దతు ఇవ్వలేదని, ప్రజలు స్పష్టంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారని ఆయన అన్నారు. పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై పూర్తి విశ్వాసంతో ఉన్నారని, ముఖ్యంగా మంత్రి డా. వివేక్ వెంకటస్వామి నాయకత్వాన్ని నమ్ముకొని ముందుకు సాగుతున్నారని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే ఒక్క నాయకుడు డా. వివేక్ వెంకటస్వామి మాత్రమేనని, చెన్నూర్ అభివృద్ధికి ఆయన తీసుకుంటున్న నిర్ణయాలకు ప్రజల నుంచి విస్తృత మద్దతు లభిస్తున్నదని చెన్న సూర్య నారాయణ స్పష్టం చేశారు. చెన్నూర్ ప్రజలు శాంతియుతంగా తమ రోజువారీ కార్యకలాపాలు కొనసాగించారని, బంద్ ప్రభావం పూర్తిగా శూన్యమని ఆయన అన్నారు.

## ప్రకృతి విజ్ఞాన యాత్రలో అవగాహన సదస్సులు విజయవంతం

**మంచిర్యాల, 19, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** ప్రకృతి విజ్ఞాన యాత్రలో భాగంగా, సదాశయ ఫౌండేషన్ సహకారంతో పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య సంరక్షణ, ప్లాస్టిక్ సంబంధ వ్యర్థాల నివారణ, అలాగే అవయవ--శరీర--నేత్ర దానాలపై అవగాహన సదస్సులు కరీంనగర్ పట్టణంలో విజయవంతంగా నిర్వహించినట్లు ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ సదస్సులు ప్రతిమ మెడికల్ కాలేజీ, చల్మెడ మెడికల్ కాలేజీ ఆడిటోరియంలలో నిర్వహించబడినట్లు ఫౌండేషన్ ప్రతినిధులు శ్రవణ్ కుమార్, లింగమూర్తి, డాక్టర్ భీష్మాచారి వెల్లడించారు. ఈ కార్యక్రమాలకు అతిథులుగా ప్రముఖ ప్రకృతి కవి--గాయకులు జయరాజ్, విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు రమేష్, అవయవ--శరీర--నేత్ర దాన సంఘాల ఐక్య వేదిక కన్వీనర్ ఈశ్వర్ లింగం పాల్గొన్నారు. అలాగే ప్రతిమ మెడికల్ కాలేజీ సీఈఓ రాంచందర్ రావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కిషన్ రెడ్డి, చల్మెడ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆశిష్ కార్యక్రమానికి హాజరై విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. అదేవిధంగా సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు క్యాతం మల్లేశం, రాజకణకయ్య, కనకయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పర్యావరణ పరిరక్షణతో పాటు అవయవ దానాల ప్రాధాన్యతపై విద్యార్థుల్లో స్పష్టమైన అవగాహన కలిగిందని నిర్వాహకులు తెలిపారు.



# కుమారి లో ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి

**నేరడిగొండ ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి ):** మండలంలోని కుమారి గ్రామంలో ఈరోజు గ్రామపంచాయతీలో సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి - లస్సన్న, ఉప సర్పంచ్ ఆడేపు రవి వార్డు సభ్యుల ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. సర్పంచ్, ఉప - సర్పంచ్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ ఫిబ్రవరి19/ 02/ 1630 న మహారాష్ట్రలోని పూణే జిల్లాలోని జున్నార్ సమీపంలోని శివనేరి కోటలో జన్మించారు. తల్లి జీజాబాయి నుండి రామాయణ భారత కథలతో పాటు ధైర్యాన్ని తండ్రి నుండి యుద్ధ తంత్రాలను నేర్చుకున్నారు. శివాజీ ఒక సమర్ధుడైన పరిపాలకుడు ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ అష్ట ప్రధానమండలి ద్వారా పరిపాలన సాగించారు. స్త్రీలను గౌరవించడం మరియు ఇతర మతాలను గౌరవించడం ఆయన గొప్ప లక్షణాలు అని మరాఠా సామ్రాజ్య స్థాపకుడిగా పిలువబడే ఆయన జన్మదినోత్సవాన్ని ప్రతి సంవత్సరం శివ జయంతి లేదా శివాజీ మహారాజ్ జయంతిగా జరుపుకుంటారు. అని తెలియజేశారు.



ఇందులో గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి - లస్సన్న, ఉప సర్పంచ్ ఆడెపు రవి, వార్డు సభ్యులు వి. సాయి కిరణ్, జాదవ్ ఆకాష్, టీ. బ్రహ్మం, బి. నారాయణ, కారోబార్ రాజు, సిహెచ్ గంగాధర్, ఫీల్డ్ అసిస్టెంట్ ఎరేకర్ రాజేశ్వర్, తిమోతి రమణ, మల్టీ వర్కర్లు గంగయ్య, అడెల్లు, బందెన్న గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## చట్ల ఉమేష్ సేవలు అభినందనీయం

**-సొంత నిధులతో పోచమ్మ గల్లీ బ్రిడ్జ్ కు మరమ్మతులు చేయించిన ఉమేష్**

**-సమస్య చెప్పిన వెంటనే స్పందించి పరిష్కారం**

**-హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు, రైతులు**

**బోథ్ ఫిబ్రవరి, 19 (ప్రజా జ్యోతి):** బోథ్ మండల కేంద్రంలోని పోచమ్మ గల్లీ పెద్ద వాగు బ్రిడ్జి దారి మధ్యలో గుంత ఏర్పడి, ఇనుప చువ్వలు తేలి ప్రమాదకరంగా మారింది. ఈ రహదారి గుండా నిత్యం వందలాది మంది రైతులు, గ్రామస్తులు రాకపోకలు సాగిస్తారు. కాగా ఈ విషయాన్ని గ్రామానికి చెందిన యువ రైతు రాజు బోథ్ డెవలప్మెంట్, ప్రెస్ వాట్సాప్ గ్రూప్ లో పెట్టాడు. దీనికి వెంటనే స్పందించిన సామాజిక సేవకులు చట్ల ఉమేష్ వెంటనే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడమే కాకుండా తన



సొంత నిధులతో సమస్య ను పరిష్కారం చూపారు. ట్రాక్టర్ తో మొరం పోయించి గుంతను పూడ్చి వేయించి బాగుచేయించారు. సమస్య పరిష్కారం అవడంతో గ్రామస్తులు, రైతులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపి అభినందనలు తెలిపారు. గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**బోథ్, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి):** సోనాల మండల కేంద్రంలో మహోన్నత వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఎంతో , ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పుష్పమాలలు అర్పించి ఘనంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, యువత, పెద్దలు, పెద్ద సంఖ్యలో పాల్గొని శివాజీ మహారాజ్ చూపిన ధైర్యం, నాయకత్వం, ధర్మ పరిరక్షణ మార్గాన్ని స్మరించుకున్నారు. మహారాజ్ వీరత్వం, స్వాభిమాన భావం, ప్రజల కోసం చేసిన త్యాగాలు యువతకు స్ఫూర్తిదాయకమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే మొట్టమొదటి శివాజీ మహారాజ్ విగ్రహం సోనాల మండల కేంద్రంలోనే నెలకొల్పిన గౌరవం తమ ప్రాంతానికే దక్కిందని గర్వంగా తెలిపారు. ఇది స్థానిక ప్రజల దేశభక్తి, చారిత్రక చైతన్యానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు. శివాజీ మహారాజ్ ఆశయాలు ప్రతి తరానికి మార్గదర్శకమని, ధర్మం కోసం నిలబడే ధైర్యం ప్రతి ఒక్కరిలో ఉండాలని సభలో పాల్గొన్నవారు తెలియచేశారు . ఈ వేడుకలు ఆధ్యాత్మికత, దేశభక్తి, చారిత్రక గౌరవం కలగలిపిన విశేషంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సుభాష్ సూర్య,కోతల్కర్ శంకర్,హరీష్ , పరమేశ్వర్, తుల సదానందం,గ్రామ యువత,గ్రామప్రజలు పాల్గొన్నారు





# అభిషేక పూజలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి - ఆడే గజేందర్

**నేరడిగొండ ఫిబ్రవరి 19 ( ప్రజాజ్యోతి ):** నేరడిగొండ మండలంలోని లింగాట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని గోండుగూడ గ్రామంలోని శివాలయంలో నిర్వహించిన ప్రత్యేక అభిషేక పూజ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆడే గజేందర్ స్వామివారికి అభిషేకం చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుభిక్షం కలగాలని కోరుకున్నారు. అనంతరం గ్రామస్థులతో కలిసి మాట్లాడిన ఆయన, గ్రామ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని తెలిపారు. భక్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో లింగాట్ల సర్పంచ్ మల్లేష్ పటేల్, బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ తిత్రే నారాయణ్ సింగ్ మాజీ ఎంపీపీ ప్రేమ్ సింగ్,నాయకులు కమల్ సింగ్,మాజీ సర్పంచ్ ఆత్రం నాగేష్, సాబ్లే కైలాష్, ఆత్మ డైరెక్టర్ అందు సింగ్,ఇందల్ , సర్దార్, దేవి సింగ్,మాజీ ఛైర్మన్ మందుల రమేష్,మురళి గౌడ్, కపిల్ దేవ్,యండి సద్దాం, ఈశ్వర్, తదితరులు ఉన్నారు

# ఘనంగాపంచముఖ హనుమాన్ మూడవ మాసోత్సవం,

**వేద పండితులు విష్ణుభట్ల రాఘవ శర్మ**

**ఖానాపూర్ ఫిబ్రవరి 19( ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ పట్టణంలోని కొమురం భీం చౌరస్తాలో పంచముఖ హనుమాన్ ఆలయాన్ని గత మూడు మాసాల క్రితం ప్రతిష్ట చేశారు ఈ సందర్భంగా మాసానికి ఒకరోజు సంవత్సరం పాటు యాగ్న హోమ పంచామృత అభిషేకాలు నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా వేద పండితులు విష్ణుభట్ల రాఘవ శర్మ, అర్చకులు నందకిషోర్ ఆచార్య ల ఆధ్వర్యంలో మూడవ మాస యజ్ఞ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఇందులో విగ్నేశ్వర నవగ్రహ లక్ష్మీనారాయణ మన్యు హనుమాన్ వేదమంత్రాలతో యజ్ఞాన్ని అనంతరం పూర్ణాహుతి లోఆలయ కమిటీ అధ్యక్షులు అల్లాడి రమ వెంకటేశ్వర్లు సీనియర్ పాత్రికేయులు మంత్రరాజం అన్నపూర్ణ దేవేందర్ మాజీ జెడ్పిటిసి తాళ్లపల్లి సునీత ఎద్ల రాజేశ్వర్ తో పాటు పలువురు యజ్ఞ కార్యక్రమంలో పాల్గొని పంచముఖ హనుమాన్ కృపకు పాత్రులు కాగా పంచామృత అభిషేకం అర్చకులు నంద కిషోరాచార్యులు పంచముఖ హనుమాన్కు నిర్వహించి నైవేద్యం సమర్పించారు ప్రతిష్టించిన సంవత్సరాంతం నెలకు మాసిక ఉత్సవంగా పెద్ద హోమాలు జరపడం వల్ల గ్రామం శాంతి సౌభాగ్యాలతో పాటు ఆలయ ప్రతిష్ట పంచముఖ హనుమాన్ మహిమాన్వితం బలపడుతుందని పండితులు విష్ణుభట్ల రాఘవ శర్మ తెలిపారు కార్యక్రమం అనంతరం మహా అన్నదాన కార్యక్రమా లు నిర్వహించారు ఇందులో ఆలయ కమిటీ సభ్యులు తుమ్మనపల్లి లక్ష్మణ్, సింగ్ ప్రవీణ్ తోట హనుమంతు తదితరులు పాల్గొన్నారు



# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తు న్న రేవంత్ సర్కార్..



**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 19, (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ సర్కార్ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుందని పోలీసులు కూడా కాంగ్రెస్ పార్టీ భక్తులుగా మారారని, వారు మూల్యం చె ల్లించక తప్పదని మాజీ మం త్రి , బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంచిర్యాల జిల్లా క్యాతంపల్లి మున్సిపల్ ఎన్నికల సమయంలో టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ ల మధ్య జరిగిన ఘర్షణలో అరెస్ట్ అయిన టిఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మాజీ ఎంపీ బాల్క సుమన్ను పోలీసులు అరెస్ట్ చేసి ఆదిలాబాద్ జిల్లా జైలుకు రిమాండ్ చేశారు. రిమాండ్ లో ఉన్న బాల్క సుమన్ ను పరామర్శించేందుకు గురువారం హరీష్ రావు అదిలాబాద్ జిల్లా జైలుకు చేరుకున్నారు. జిల్లా జైలులో ఉన్న మాజీ ఎంపీ బాల్క సు మన్ ను మాజీ మంత్రి, బి ఆర్ ఎస్ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్న విద్యార్థి నాయకుడు బాల్క సుమన్ తో పాటు మూల రాజిరెడ్డి, అనిల్, లక్ష్మీ కాంత్ లను ప్రభుత్వం అక్ర మంగా అరెస్ట్ చేసిందని, రామ గుండం కమిషనరేట్ పరిధిలో పెద్దపల్లితో పాటు ఆసిఫాబాద్ లో జైళ్లు ఉన్నప్పటికీ వాళ్లను అక్కడ పెట్టకుండా కక్ష పూరి తంగా 200 కిలోమీటర్ల దూ రంలో ఉన్న ఆదిలాబాద్ జైలు కు తీసుకువచ్చి పెట్టడం దు ర్మార్గం అని అన్నారు. క్యాతన్ పల్లి మున్సిపాలిటీ లోని 22 స్థానాలకు గాను 14 స్థానాల ను బీఆర్ఎస్ పార్టీ గెలుచు కుందని, బీఆర్ఎస్, సీపీఐ కూటమిని ప్రజలు గెలిపించా రని ఆయన పేర్కొన్నారు. ప్రజ లు ఇచ్చిన తీర్పును మంత్రి వివేక్ శిరసావహించాల్సింది పోయి, ఇలా ప్రజా తీర్పును కాలరాయడం సరికాదని అ న్నారు.కోరం ఉన్నప్పటికీ చైర్మ న్ ఎన్నిక రోజు కావాలనే పోలీ సు బందోబస్తు లేకుండా చేసి, చైర్మన్ ఎన్నిక జరగకుండా వా యిదా పడేలా చేశారని ఆరో పించారు. అధికారులు, పోలీ సుల సమక్షంలో, మంత్రి వివే క్ చూస్తుండగానే దళిత, గిరిజ న, మహిళా కౌన్సిలర్లపై దౌర్జ న్యంగా, నోటితో చెప్పలేని వి ధంగా అసభ్యంగా ప్రవర్తించా రని, మహిళలపై చేయి చేసు కున్నారని అన్నారు. మహిళ లపై దాడి జరుగుతున్నప్పుడు వివేక్ మంత్రి హోదాలో అక్క డే ఉండి కూడా కనీసం పట్టిం చుకోకపోవడం, కోరం ఉన్నా ఎన్నిక వాయిదా వేసి వెళ్లిపో వడం శోచనీయం అన్నారు. క్యాతన్‌పల్లి మహిళా కౌన్సిల ర్ల తరపున రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చే యడానికి వెళితే కనీసం ఫి ర్యాదును తీసుకోలేదని అన్నా రు. కౌన్సిల్‌కు మద్యం తాగి వ చ్చిన కాంగ్రెస్ కౌన్సిలర్లపై ఎం దుకు కేసులు నమోదు చేయ లేదని? మూల రాజిరెడ్డి కా రు ధ్వంసం చేసిన వారిపై కేసు లు ఉండవు కానీ, మా కౌన్సి లర్లపై మాత్రం అక్రమ కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశా రు. మాజీ ఎంపీ బాల్క సుమ న్, ఎమ్మెల్యే కోవా లక్ష్మీలను ఎమ్మెల్యేలుగా ఉండి కూడా లోపలికి పంపించకుండా కేవ లం మంత్రిని ఎలా పంపిస్తార ని ప్రశ్నించినందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మా పై దాడి చేశారని అన్నారు. పో లీస్ స్టేషన్ లలో అక్రమ కేసు లతో అరెస్టు చేసిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను కాంగ్రెస్ గుండాలు స్టేషన్‌కు వ చ్చి మరీ కొడుతున్నారని, ఈ రకమైన దాడులు మంచివి కావని అన్నారు. పోలీస్ కవా తు ప్రజలకు రక్షణ కల్పించా లని, అవ ప్రజల్లో విశ్వాసం నింపాలని కానీ జనగామ, ఇ బ్రహీంపట్నం, ఆమంగల్, క్యా తన్‌పల్లిలో బీఆర్ఎస్ నాయ కులను, కౌన్సిలర్లను భయ భ్రాంతులకు గురిచేయడానికే పోలీసులు కవాతు చేశారని ఆరోపించారు. ఇబ్రహీంపట్నంలో మాకు స్పష్టమైన మెజార్టీ ఉన్నా ఎన్నికను అడ్డుకునే ప్ర యత్నం చేశారని అన్నారు. జనగామలో ఓటింగ్ కోసం మా కౌన్సిలర్ చేతి పైకెత్తితే వెనుక నుండి కాంగ్రెస్ కౌన్సి లర్లు చేతులు పట్టి లాగి బెది రించే ప్రయత్నం చేశారని, అం దులో దళిత మహిళ చేయి ప ట్టుకొని అసభ్యంగా ప్రవర్తించ డం దుర్మార్గం అని వాపోయా రు.ఒక ఎంపీ అన్యాయంగా రెండోసారి తొర్రూరులో ఓటు నమోదు చేసుకొని ఓటు వే యడం ప్రజాస్వామ్యాన్ని ఖూ నీ చేయడమే నని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న ప్పుడు కాంగ్రెస్ కేవలం నాలు గే మున్సిపాలిటీలు గెలిచింద ని, తాము ఇప్పుడు దాదాపు 800 మంది కౌన్సిలర్లను గెలు చుకున్నామని, అప్పుడు మేం ఏనాడూ ఇలా చేయలేదని అ న్నారు. అక్రమంగా పోలీ సులను అడ్డం పెట్టుకుని దొడ్డి దా రిన అధికారం చే జిక్కించు కో వాలని చూస్తున్నారని అన్నా రు. దొడ్డిదారిన పదవులు ద క్కించుకునే ప్రయత్నాన్ని ప్రజ లు గమనిస్తున్నారని, రేవంత్ రెడ్డి మీరు ప్రజా ఆమోదాన్ని కోల్పోయారని అన్నారు. కాం గ్రెస్, బీజేపీల మైత్రి ఈ ఎన్నిక ల్లో స్పష్టంగా కనిపిస్తోందని, కాంగ్రెస్ నాయకుడు, బీజేపీ ఎంపీ పోలీసులను పట్టుకుని అడ్డగోలుగా బూతులు తిట్టి నా ఇప్పటివరకు వారిని అరె స్ట్ చేయలేదని ఆయన అన్నా రు. రాహుల్ గాంధీ గురువా రం ఢిల్లీలో తెలంగాణ క్యాబి నెట్‌తో రివ్యూ చేస్తున్నారని, దేశంలో ఎక్కడికి పోయినా చే తిలో రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతున్న రాహుల్ గాంధీ తెలంగాణలో ప్రజాభిప్రాయా న్ని ఖూనీ చేస్తున్న రేవంత్ రెడ్డి కి ఏం చెప్తారు? అని, ఇదేనా రాజ్యాంగాన్ని పరిరక్షించడం అంటే? అని ప్రశ్నించారు.

# మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన మహాయోధుడు - ఛత్రపతి శివాజీ

**శివాజీ మహరాజ్ చిత్రపటానికి నివాళులర్పించిన - ఎమ్మెల్యే**



**నేరడిగొండ ఫిబ్రవరి 19( ప్రజాజ్యోతి ):** శ్రీ ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి సందర్భంగా నెరడిగొండ మండల కేంద్రంలో శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ. మారాఠా సామ్రాజ్యాన్ని ఏకతాటిపైకి తీసుకొచ్చి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన గొప్ప వీరుడు శివాజీ మహరాజ్ అని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, బి ఆర్ ఎస్ మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి, మాజీ జెడ్పిటిసి గడ్డం భీమ్ రెడ్డి, సయ్యద్ జహీర్, నేరడిగొండ సర్పంచ్ ఏలేటి నీలిమ - రవీందర్ రెడ్డి, లకంపూర్ సర్పంచ్ గంగాధర్,జాదవ్ గణేష్, దావుల భోజన్న, సబ్లె సంతోష్ సింగ్, అనిల్ యాదవ్,కొయ్యడి గంగయ్య,నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గంగాపూర్ బ్రిడ్జి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**తెప్ప (పడవలో )వెళ్లి పరిశీలించిన ఎమ్మెల్యేబొజ్జు పటేల్**

**ఖానాపూర్ ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి ) :** ఖానాపూర్ నియోజకవర్గం కడెం మండలంలోని గంగాపూర్ బ్రిడ్జి పనులను వాగు దాటేందుకు తెప్ప పడవలో వెళ్లి పరిశీలించిన నిర్మల్ డిసిసి అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ త్వరతిగతిన , నాణ్యతతో, పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని గ్రామ గ్రామానికి రోడ్లు బ్రిడ్జిలు వేస్తున్నామని ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండాలనేదే మా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు . ఆయన వెంట స్థానికులు , అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# పోలిస్ జాగీలం యామి

**నిర్మల్ జిల్లా పోలీసు విభాగానికి మరో శక్తివంతమైన ట్రాకింగ్ సహాయకురాలు యామి**

**యామి రాకతో జిల్లా పోలీసు శాఖ సామర్థ్యం మరింత పెరుగుతుంది**

**జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**

**నిర్మల్, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో యామి అనే పోలీసు జాగిలం 8 నెలల పాటు ఇంటిగ్రేటెడ్ ఇంటలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీ(ఐఐటీఏ) లో ప్రత్యేక శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకొని నిన్న నిర్వహించిన పాసింగ్ అవుట్ పరడే లో ఉత్తీర్ణత సాధించింది. జిల్లాలో ట్రాకింగ్ విభాగంలో విధులు నిర్వహించేందుకు ఇది సిద్ధంగా ఉంది. ఈ సందర్భంగా యామి తన హ్యాండ్లర్లతో కలిసి జిల్లా పోలీసు అధికారి డా. జి. జానకి షర్మిలని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అధికారిని కలిసిన సందర్భంగా జాగిల శిక్షణ, సామర్థ్యం, భవిష్యత్తులో నిర్వహించనున్న విధులపై వివరాలు తెలియజేశారు. యామి అనే జాగిలం ట్రాకర్ కేటగిరీకి చెందిన బెలగిమ్ మాలినయిస్ బ్రీడ్ కు చెందినది. ఈ బ్రీడ్ తన చురుకుదనం, గమనించే శక్తి, వాసన గుర్తించే సామర్థ్యం, నేర అన్వేషణలో ఖచ్చితత్వం వంటి లక్షణాలతో ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. నేర పరిశోధనలు, మిస్సింగ్ కేసులు, ట్రాకింగ్ ఆపరేషన్లు వంటి కీలక సందర్భాల్లో ఇది పోలీసు విభాగానికి ఎంతో తోడ్పడనుంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల యామి సేవలను ప్రశంసిస్తూ, ప్రజల భద్రత, నేరాల ఛేదనలో ఈ ట్రాకర్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పోలీసు విభాగంలో ఆధునిక విధానాలు, శాస్త్రీయ అన్వేషణ పద్ధతుల వినియోగానికి ఇది మరొక అడుగు అని పేర్కొన్నారు. హ్యాండ్లర్స్, వారు అందుకున్న ప్రశంసా పత్రాలతో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిలను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. యామిని శిక్షణతో తీర్చిదిద్దిన హ్యాండ్లర్లు జి. పరమేశ్వర్,ఎం. సాగర్ ఈ శునకంతో కలిసి విధులు నిర్వహించనున్నారు.



## ఈ నెల 16న నిర్మల్ కు సీఎం రాక

మామడ జనవరి 14 (ప్రజా జ్యోతి): ఈ నెల 16వ తేదీన నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ సభ నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం ఎస్పీ జానకి షర్మిలతో కలిసి పరిశీలించారు. ముఖ్యమంత్రి బహిరంగ సభకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సభా వేదిక, టెంట్, తగిన సంఖ్యలో కుర్చీలు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రత్యేక పార్కింగ్ సదుపాయాలు కల్పించాలని సూచించారు. అలాగే పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని



అధికారులను ఆదేశించారు. ఈ ఏర్పాట్ల పరిశీలనలో అదనపు ఎస్పీ సాయికిరణ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ, జయంతి వేడుకల్లో పాల్గొన్న అల్లోల మురళీధర్ రెడ్డి

సారంగాపూర్, ఫిబ్రవరి 19.ప్రజా జ్యోతి : ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ, జయంతి ఉత్సవాలు మండలం కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా ప్రముఖ పారిశ్రామికవేత్త శివాజీ విగ్రహ,గద్దె దాత అల్లోల మురళీధర్ రెడ్డి హాజరై విగ్రహానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలకు ప్రతీక అని కొనియాడారు. ఆయన చూపిన మార్గం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని. సమాజ అభ్యున్నతి, స్వాభిమానం కోసం శివాజీ మహారాజ్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.శివాజీ విగ్రహం ఏర్పాటులో ఎదురైన అడ్డంకులను తొలగించి, ఆర్థిక సహాయం అందించిన అల్లోల మురళీధర్ రెడ్డికి గ్రామ హిందూ వాహిని సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన సేవలను కొనియాడుతూ ఘనంగా సన్మానించారు. విగ్రహావిష్కరణ అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు విశేష



ఆకర్షణగా నిలిచాయి.అల్లోల మురళీధర్ రెడ్డికి గిరిజన కళాకారులు డప్పు వాయిద్యాలతో, గుస్సాడి నృత్యాలతో ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కూనేరు భూమన్న, ఉప సర్పంచ్ అయిరా కృష్ణ రెడ్డి, వార్డ్ సభ్యులు, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ భోల్లోజి నర్సయ్య,పోతారెడ్డి నర్సరెడ్డి, హిందూవాహిని సభ్యులు ప్రజాప్రతినిధులు, కార్యక్రమ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహా యోధుడు అయిందా స్వరాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

లక్ష్మణ్ చందా, ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి): లక్ష్మణ్ చందా మండలం ధర్మారం గ్రామం లో గ్రామ ప్రజలు విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు చింతకుంట శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి మూర్తి ప్రభాకర్ కోశాధికారి గజవాడ కృపల్ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు దేశభక్తి పరిపాలన దూర దృష్టి ప్రతి భారతీయుడికి ఆదర్శమని పేర్కొన్నారు. యువత ఆయన జీవితం నుంచి స్ఫూర్తి పొందుతూ సమాజ సేవలో ముందుండాలని ఆకాంక్షించారు,, శివాజీ మహారాజ్ ఆశయాలు విలువలు ప్రజల జీవితాల్లో వెలుగు నింపాలని కోరుతూ ధర్మారం లో మరోసారి జయంతి శుభాకాంక్షలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో శివాజీ మహారాజ్ జెండాను ఎక్కిస్తూ శివాజీ మహారాజ్ ఒక ఫోటో పూజ చేస్తూ



ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగుల రాజు అధ్యక్షులు, బుసని రాజు ఉపాధ్యక్షులు, సిద్ధార్థ కార్యదర్శి, మగ్గిడి రాము , నాగుల లింగం, నారాయణ, నరేష్,అంజయ్య,శ్రీకాంత్,హనుమంత్, కాశ లింగన్న, కాశ శంకర్ పలువురు యువకులు పాల్గొన్నారు.

## అంతర్గావ్ లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

భీంపూర్ , ఫిబ్రవరి 19, ( ప్రజా జ్యోతి ): హిందూ ధర్మ రక్షకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ గారి జయంతి సందర్భంగా భీంపూర్ మండలం అంతర్గావ్ గ్రామంలో సర్పంచి జజ్జరీ రాకేష్ ఆధ్వర్యంలో గురువారం శివాజీ మహారాజ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం సర్పంచ్ జజ్జరీ రాకేష్ యాదవ్ మాట్లాడుతూ సనాతన ధర్మం హైందవ ధర్మ రక్షణకు శివాజీ మహారాజ్ చేసిన సేవ



చిరస్మరణీయం అన్నారు. మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన హిందూ ధర్మ రక్షకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ ను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.



## మండల అర్చక సంఘ అధ్యక్షులుగా నవీన్ ఆచార్య

ఖానాపూర్ ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి ): ధూప దీప నైవేద్య మండల అర్చక సంఘం అధ్యక్షులుగా నవీన్ ఆచార్య యామాపూర్ లక్ష్మీ వెంకటేశ్వర అర్చకులు ఎన్నిక కాగా గోదూర్ ఆలయ అర్చకులు అనంతచారి కోశాధికారిగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు మహేంద్ర చార్య తెలిపారు జిల్లా అధ్యక్షుని నూతన కార్యవర్గాలను ఘనంగా యామపూర్ దేవాలయంలో సన్మానించారు ఇందులో వేముల కుర్తి అర్చకులు మాజీ అధ్యక్షులు మంత్రరాజం శ్రీనివాసచార్య జానకి రామకృష్ణ తో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన అర్చకులు తదితరులు పాల్గొన్నారు

## నేటి యువత ఛత్రపతి శివాజీ మహారాజ్ ను స్ఫూర్తిగా తీసుకోవాలి ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.

సారంగాపూర్, ఫిబ్రవరి 19.ప్రజా జ్యోతి : హిందూ ధర్మ రక్షకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ గారి జయంతి సందర్భంగా మలక్ చించోలి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శివాజీ మహారాజ్ విగ్రహాన్ని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ సనాతన ధర్మం హైందవ ధర్మ రక్షణకు శివాజీ మహారాజ్ చేసిన సేవ చిరస్మరణీయం అన్నారు. మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన హిందూ ధర్మ రక్షకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ ను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, ముత్యం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, మండల అధ్యక్షులు నరేష్, నాయకులు అంబటి గంగాధర్, మాజీ ఎంపీటీసీ కొరిపెల్లి రాజేశ్వర్ రెడ్డి, తో పాటు మండల బీజేపీ సీనియర్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థికాభివృద్ధికి స్వయం ఉపాధి కేంద్రాలు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

సారంగాపూర్, ఫిబ్రవరి 19.ప్రజా జ్యోతి : మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి స్వయం ఉపాధి కేంద్రాలు కీలకమని, గోపాల్‌పేట్ గ్రామంలో రూ.10 లక్షల నిధులతో నిర్మించనున్న ఎస్.హెచ్.జి వి.ఓ భవనం, వర్క్‌షెడ్ నిర్మాణానికి ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళా సమాఖ్యలను బలోపేతం చేయడం ద్వారా సామాజిక, ఆర్థిక కార్యకలాపాలకు ఇది ఒక వేదికగా మారుతుందన్నారు. మహిళలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ భవనం, వర్క్‌షెడ్ నిర్మాణం మహిళల స్వయం ఉపాధికి ఎంతగానో తోడ్పడుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. మండలంలోని గోపాల్‌పేట్ గ్రామంలో ఈ నిర్మాణాలు చేపట్టడం ద్వారా స్థానిక మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంతెన గంగారెడ్డి, బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, ముత్యం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, మండల నాయకులు వడ్డే రాజేందర్ రెడ్డి, పోతన్న, తహశీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో లక్ష్మీకాంతారావు, ఐకెపి ఏపీఎం మాధురి, మహిళా సంఘ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అదిలాబాద్ అభివృద్ధిపై ప్రభు త్వం ప్రత్యేక దృష్టి



**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 19, (ప్రజా జ్యోతి):** అదిలాబాద్ అభివృద్ధిపై ప్రభు త్వం ప్రత్యేక దృష్టి సారించింద ని రోడ్లు భవనాల శాఖ ప్రభు త్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ అన్నారు. ఆదిలా బాద్ జిల్లా అభివృద్ధికి దిశా ని ర్దేశం చేసే ప్రతిష్టాత్మక ప్రాజెక్టు లైన ఎయిర్‌పోర్ట్, ఇండస్ట్రి యల్ పార్క్ పురోగతిపై రాష్ట్ర సచివాలయంలో గురువారం ఉన్నతస్థాయి సమీక్ష సమావే శం జరిగింది. రవాణా, రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ అధ్యక్ష తన జరిగిన ఈ సమావేశంలో ప్రాజెక్టుల ప్రస్తుత స్థితి, తదుపరి కార్యాచరణపై విస్తృతం గా చర్చించారు. పార్లమెంట్ సభ్యుడు జి. నగేష్, శాసన స భ్యు డు పాయల్ శంకర్ ప్రత్యే క ఆహ్వాని తులుగా పాల్గొన్నా రు. ఈ రెండు ప్రాజెక్టులు జిల్లా అభివృద్ధికి తోడ్పడటమే కా కుండా స్థానిక యువతకు ఉ పాధి అవకాశాలు కల్పిస్తాయ ని వారు పేర్కొన్నారు. ఈ స మా వేశంలో ఉన్నతాధి కారు లు శ్రీనివాసరాజ్, భరత్ రెడ్డి ప్రాజెక్టులకు సంబంధించిన సాంకేతిక అంశాలు, పరిపాల నా అనుమతుల పురోగతిని వివరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికా స్ రాజ్ మాట్లాడుతూ, ఆది లాబాద్ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింద న్నారు. భూసేకరణ పారదర్శకంగా, రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా పూర్తి చేయాలని సూచించారు. రెవె న్యూ, పరిశ్రమలు, వి మాన యాన శాఖల మధ్య సమన్వ యాన్ని బలోపేతం చేయాలని ఆదేశించారు. ఆదిలాబాద్ ఎ యిర్‌పోర్ట్, ఇండస్ట్రియల్ పార్క్ కార్యరూపం దాల్చితే ఉ త్తర తెలంగాణలో పారిశ్రామిక విప్లవానికి నాంది పడుతుంద ని, రవాణా వ్యవస్థ మెరుగు పడితే అంతర్జాతీయ పెట్టు బ డులను ఆకర్షించే అవకాశముందని వికాస్ రాజ్ పేర్కొ న్నారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో భూసేకరణ, పరిహారం పంపిణీ ప్రక్రియను నిరంతరం పర్య వేక్షిస్తున్నామని, ప్రభుత్వ ఆదే శాల మేరకు పనులను వేగ వంతం చేస్తామని తెలిపారు.

## సూపర్ టాలెంటెడ్ కిడ్

**నోబెల్ వరల్డ్ రికార్డ్ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్**

**సూపర్ టాలెంటెడ్ కిడ్ అవార్డులు అందుకున్న బాలుడికి జిల్లా కలెక్టర్ అభినందనలు**

**నిర్మల్, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి ):** నిర్మల్ జిల్లా కేంద్రంలో జిల్లాకు చెందిన సౌజన్య, రాకేశ్ దంపతుల కుమారుడు కేవలం 19 నెలల వయసులోనే 50 మీటర్ల దూరాన్ని 36 సెకన్లలో పూర్తి చేసి అరుదైన ప్రతిభను చాటుకున్నాడు. ఈ అసాధారణ ప్రతిభకు గాను బాలుడు నోబెల్ వరల్డ్ రికార్డ్స్, ఇంటర్నేషనల్ బుక్ అఫ్ రికార్డ్స్ సంస్థల నుండి సూపర్ టాలెంటెడ్ కిడ్ అవార్డులు అందుకున్నాడు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తన ఛాంబర్‌లో బాలుడిని, అతని తల్లిదండ్రులను అభినందించారు. శాలువాతో



సన్మానించి, మెడల్స్, సర్టిఫికెట్లు సాధించడం జిల్లాకు గర్వకారణమని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేలా బాలుడిని ప్రోత్సహించాలని కుటుంబ సభ్యులకు సూచించారు. అనంతరం, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తన ఛాంబర్‌లో బాలుడికి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నాగభూషణ విద్యాలయంలో శివాజీ మహారాజ్ జయంతి

**ముధోల్, ఫిబ్రవరి19 (ప్రజా జ్యోతి):** బాసర మండల కేంద్రంలోని నాగభూషణ విద్యాలయంలో గురువారం యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు ఛత్రపతి శివాజీ మహారాజ్, జీజమాత వేషధారణలో వచ్చి భక్తిని చాటారు. అనంతరం మరాఠా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రథంపై సవారి చేసి నిజమైన భక్తిని చాటుతూ సందడి చేశారు. విద్యార్థులు శివాజీ మహారాజ్ మన దేశ స్త్రీలనే కాకుండా సమాజంలోని అనేక రకాల స్త్రీలను రక్షించారని విద్యార్థులు ఉపన్యాసంలో పేర్కొన్నారు. మహారాజ్ జీవిత చరిత్ర ను ఉపన్యాసంలో వివరించారు. అంతకుముందు పాఠశాల ప్రిన్సిపాల్ బాబురావు జారికొటే శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా శివాజీ



మహారాజ్ జయంతి జరుపుకుంటారని తెలిపారు. పరమత సహనం కలిగిన గొప్ప పాలనాధ్యక్షుడని తెలిపారు. శివాజీ మహారాజ్ చేసినటువంటి సేవలను కొనియాడారు. స్త్రీల పట్ల గౌరవము వారిని రక్షించిన తీరు విద్యార్థులకు వివరించారు. సమాజంలో పక్కా హిందుత్వ వాదిగా ఉంటూ దేశ రక్షణ కోసం అనేక రకాలుగా సేవలు అందించినటువంటి మహావీరుడు శివాజీ మహారాజ్ అని కొనియాడారు. మీ నమ్మకం, సంకల్పం మరియు అభిరుచితో బలమైన శత్రువులను ఓడించవచ్చు అని శివాజీ మహారాజ్ అందుకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సులోచన, ఉపాధ్యాయుల బృందం పాల్గొంది.

## అగ్నివీర్ ఉద్యోగాల దరఖాస్తులు

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో దేశసేవ చేయాలనుకునే యువతకు భారత నావికా దళంలో చేరేందుకు అగ్నివీర్ నియామకాలు మంచి అవకాశమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అగ్నివీర్ వాయు ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీ - 2026 కింద, పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైందన్నారు. కావున అర్హులైన యువత ఎటువంటి ఆన్ లైన్ దరఖాస్తుల చేసుకోకుండానే, నేరుగా ఈ రిక్యూట్మెంట్ ర్యాలీలో పాల్గొనవచ్చు అని అన్నారు. ఈ రిక్రూట్మెంట్ ర్యాలీలో పాల్గొనే వారు, అన్ని ధృవీకరణ విద్యార్హత పత్రాల ఒరిజినల్ కాపీలతో పాటు, ఆరు సెట్ల జిరాక్స్ కాపీలు, పది పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు వెంట తీసుకెళ్లాలి అని సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరులో గల ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లో మహిళా అభ్యర్థులకు మార్చి తొమ్మిదో తేదీన, అలాగే పదిహేనో తేదీన పురుష అభ్యర్థులకు ఎంపిక నిర్వహిస్తారు అని వివరించారు. అర్హతలు, మరిన్ని స్పష్టమైన వివరాలకై అధికారిక వెబ్‌సైట్ https://agnipathpayu.cdac.in ను సందర్శించాలని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లా యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## ప్రశంస పత్రం అందుకున్న మునీందర్ రాజు



**సారంగాపూర్, ఫిబ్రవరి 19,ప్రజా జ్యోతి :** హైదరాబాద్ లో విద్యార్థుల కోసం అభ్యాసవేదిక అనే వెబ్సైట్ రూపొందించి అదే అంశం పైన పవర్ పాయింట్ ప్రదర్శన చేసిన ఏ మునిందర్ రాజు ప్రధానోపాధ్యాయులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చించోలి బి, గురువారం రోజున రాష్ట్ర విద్యా,పరిశోధనా సంస్థ డైరెక్టర్ గాజర్ల రమేష్ చేతుల మీదగా ఉత్తమ ప్రశంస పత్రం అందుకున్నారు. వీరికి పలువురు అభినందించారు.

## ఈవీఎం గోదాంల తనిఖీ

**తనిఖి చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను, సీసీ కెమెరాల పనితీరు పరిశీలించారు. పోలీసు సిబ్బంది నిరంతరం మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు. ఎల్లప్పుడు అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అధికారులు సర్ఫరాజ్, రాజశ్రీ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# కడెం లో ఘనంగా శివాజీ జయంతి వేడుకలు



**కడెం, ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి):** మండల కేంద్రమైన కడెంలో గురువారం మరాఠా వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను బిజెపి కడెం మండల అధ్యక్షుడు కాశ వేణి శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. చత్రపతి శివాజీ చూపిన మార్గంలో నడవాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ మోహన్ నాయక్ , మండల ప్రధాన కార్యదర్శులు పూస శ్రీరామ్, రాపర్తి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ధర్మపురి తిరుమలయ్య, సీనియర్ నాయకులు జక్కుల సత్తన్న, భూమన్న ములికి కృష్ణ, ఎస్ ప్రవీణ్,ఏ శ్రీనివాస్, రాపల్లి కొండయ్య, యూత్ నాయకులు రంజిత్ తరుణ్, పవన్,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ జెండా గద్దెను ధ్వంసం చేసిన వారిని కఠినం గా శిక్షించాలి




ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షు డు ఆరెల్లి మల్లేష్ మాదిగ

**బజార్ హత్నూర్, ఫిబ్రవరి 19, (ప్రజా జ్యోతి):** ఎమ్మార్పీఎస్ జెండా గద్దెను ధ్వంసం చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించా లని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్య క్షుడు మల్లేష్ మాదిగ డిమాం డ్ చేశారు. గురు వారం బజా ర్ హత్నూర్ మండల కేంద్రం లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్య క్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ పాల్గొని,రాజ్యాంగ నిర్మాత డా,,బి ఆర్ అంబేద్కర్ కు నివాళులు అర్పించిన అనం తరం ఆయన మాట్లా డుతూ బజార్ హత్నూర్ మండల కేం ద్రంలో అంబేద్కర్ కూడలి వద్ద గత 30 సంవత్సరాలుగా జూ లై 7 తారీఖున ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాలను ఘ నంగా నిర్వహించడం కోసం గత జులై నెలలో జెండా గద్దె ను మెరుగులు దిద్దుతున్న క్ర మంలో అర్ధరాత్రి ఒక సామా జిక వర్గం చెందిన కొంతమంది వ్యక్తులు రాత్రి సమయంలో కూలగొట్టడం జరిగింది, వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు చర్యలు తీసుకోకుండా స్థానిక ఎస్సై నిర్లక్ష్యం వహించడం జరిగింది, కావున పోలీసు ఉన్నత అధికారులు చొరవ తీసుకొని నిర్లక్ష్యం వహించిన ఎస్సైని మరియు మా జాతి ఆత్మగౌరవ జెండా గద్దెను కూలగొట్టిన ఆ యొక్క వ్యక్తులను తక్షణమే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం, లేనిపక్షంలో ఉద్యమ కార్యచరణ తీసుకొని చర్యలు చేపట్టే అంతవరకు ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నాం, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గోధుమల అనిల్ మాదిగ, సీనియర్ నాయకులు ఓడ్డేపల్లి గంగయ్య, బెక్కం నరసింహులు, దొమ్మటి అశోక్, గోనేకర్ తుకారాశీ సూర్యవంషి బాలాజీ,పెంట హనుమాన్లు, ఆశన్న, కూరెల్లి రామకృష్ణ, సామెర్ల రాజు, గోధుమల నారాయణ తదితరులు పాల్గొన్నారు.






# సిరికొండ మండలంలో ఘణం గా శివాజీ మహారాజ్ జయం తి

**సిరికొండ, ఫిబ్రవరి 19, (ప్రజా జ్యోతి):** సిరికొండ మండల కేంద్రంలో గురువారం చత్రపతి శివాజీ జ యంతిని ఘనంగా నిర్వహిం చారు. శివాజీ చిత్రపటాలకు పూల మాలు వేసి ఘనంగా ని వాళులర్పించారు. మండలం లోని రాంపూర్ గ్రామంలో శి వాజీ విగ్రహ ప్రతిష్టాపన కార్య క్రమం ఘణంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిరికొండ సర్పంచ్ బొడ్డు దత్తాత్రి ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ సామ్రాజ్య సామ్రాట్ శివాజీ సమాజ శ్రేయస్సు కో సం చేసిన సేవలు మరువ లే నివని కొనియాడారు. దీంతో పాటుగా సిరికొండ, జాకీర్ గూ డ, రాంపూర్ గ్రామాలలో కూ డా శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా సిరికొండ సర్పంచ్ బొడ్డు దత్తాత్రి పాల్గొన్నారు






ఈరోజు సిరికొండ మండల కేంద్రంలో.. ఆలకుంట సాయన్న గారి కూతురు యొక్క వివాహ కార్యక్రమంలో బొడ్డు దత్తాత్రి యొక్క సతీమణి బొడ్డు ఉమా దత్తన్న కానుకగా 5000 రూపాయలు పెళ్లికూతురికి పెళ్లి మండపంలో అందజేయడం జరిగింది.. గ్రామంలో ప్రతి ఒక్క ఆడపిల్ల పెళ్లికి దత్తన్న కానుకగా ఆర్థిక సాయం అందజేయడం సంతోషకరమైన విషయమని తెలపడం జరిగింది.. ఈ కార్యక్రమంలో సిరికొండ ఉపసర్పంచ్ తోకల రాజు వార్డ్ మెంబర్లు గోర్బాండ్ సందీప్ కాస్బే రామారావు బియ్యాల రాజేశ్వర్ గైక్వాడ్ గజానంద్ దేవి తదితరులు పాల్గొన్నారు...